క్లుప్తంగా

బంగారుమాంబ పరస నేడు



అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెం గ్రామదేవత బంగారు మాంబ అమ్మవారి పరస మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు శనివారం తెలిపారు. భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలు సమర్పిస్తారన్నారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పరస మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

దివ్యాంగురాలికి వీల్‌చైర్ అందజేత



లక్ష్మికి వీల్‌చైర్ అందజేస్తున్న రమణ, భువనేశ్వరి

పెదగంట్యాడ: జీవీఎంసీ 76వ వార్డుకు చెందిన దివ్యాంగురాలికి రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు సహకారంతో వీల్‌చైర్ అందజేశారు. ఎస్పీడీవో రాష్ట్ర కార్యదర్శి జీలకర్ర రమణ, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జీలకర్ర భువనేశ్వరి ఆధ్వర్యంలో శనివారం దీనిని అందించారు. కార్యక్రమంలో సియ్యాద్రి అప్పలనాయుడు, సుంకర రమాదేవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరకుల పంపిణీ



సరకులు అందిస్తున్న పేర్ల అప్పారావు

పెదగంట్యాడ: జీవీఎంసీ 64వ వార్డు యారాడ గ్రామానికి చెందిన పల్లి అప్పారావు కుటుంబానికి కల్చర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిత్యావసర సరకులను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పేర్ల అప్పారావు మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవడంలో సంతృప్తి ఉంటుందన్నారు. హైదరాబాద్‌కు చెందిన ఎరైజ్ ఫౌండేషన్ అధ్యక్షుడు నీలకంఠం ఆర్థిక సాయంతో పేదలకు వీటిని అందజేశామని చెప్పారు. కార్యక్రమంలో తొత్తర ఆనంద్, శివ ప్రసాద్, శీరంరెడ్డి గిరి చరణ్ నాయుడు పాల్గొన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

అగనంపూడి: అగనంపూడి ఉక్కు జనరల్ ఆస్పత్రి రోడ్డులోని శనివాడ వేపచెట్టు కూడలిలో ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు లయన్ బత్తుల కాళిదాస్ తెలిపారు. లయన్స్ క్లబ్ విశాఖపట్నం అగనంపూడి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అగనంపూడి, విశాఖ నేత్ర వైద్యశాల సంయుక్తంగా ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిబిరంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ మంత్రి జగన్నాథరావు పాల్గొనున్నారని తెలియజేశారు.

గ్రంథాలయానికి పుస్తకాలు వచ్చాయ్..



గ్రంథాలయానికి వచ్చిన పోటీ పరీక్షల పుస్తకాలు

పెదగంట్యాడ: పెదగంట్యాడ శాఖా గ్రంథాలయానికి శనివారం కొత్త పుస్తకాలు వచ్చాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండా రాజీవ్, కార్యదర్శి సీహెచ్ వెంకటరావు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తమ గ్రంథాలయానికి కాంపిటీటివ్ పుస్తకాలను పంపించారని గ్రంథాలయ శాఖాధికారి పి.వి.రమణ తెలిపారు.

మేము సైతం.. ‘సిద్ధం’

అధినేత పూరించనున్న ఎన్నికల శంఖారావానికి ‘మేము సైతం’ సిద్ధం అంటూ అభిమాన గణం తరలి వెళ్లింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి భీమిలిలోని సంగివలసలో శనివారం నిర్వహించిన ఎన్నికల శంఖారావం ఉత్తరాంధ్ర బహిరంగ సభకు గాజువాక నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు వేల సంఖ్యలో వెళ్లారు. పలువురు కార్పొరేటర్లు, వార్డు నాయకుల ఆధ్వర్యంలో ప్రజలు, కార్యకర్తలు ర్యాలీగా తరలి వెళ్లారు.

- అధినేత పిలుపునకు తరలి వెళ్లిన అభిమానగణం
- భీమిలిలో ఉత్తరాంధ్ర ఎన్నికల శంఖారావానికి వేలాదిగా పయనం
- ర్యాలీలుగా వెళ్లి సంఘీభావం



ర్యాలీని ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ఉరుకూటి చందు



జెండా ఊపి బస్సు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



67వ వార్డు నుంచి బయల్దేరిన కార్యకర్తలు



ప్రశాంతినగర్ సచివాలయ పరిధి నుంచి..

గాజువాక/పెదగంట్యాడ: జై జగన్.. జై జై జగన్ నినాదాలతో గాజువాక మార్మోగింది. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఉత్సాహం ఉరకలేసింది. వైఎస్సార్ సీపీ అధినేత, ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూరించనున్న ఎన్నికల శంఖారావానికి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బీసీ రోడ్డు టీఎన్నార్ ఫంక్షన్ హాల్ వద్ద నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ర్యాలీగా తరలి వెళ్లారు.

- వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త ఉరుకూటి రామచంద్రరావు (చందు) ఆధ్వర్యంలో పాత గాజువాక జంక్షన్ నుంచి భారీ ర్యాలీ కొనసాగింది. వంద బస్సులు, రెండు వందల కార్లతో బయల్దేరిన ర్యాలీని ఆయన 60 అడుగుల రోడ్డులో ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఉరుకూటి అప్పారావు, కార్పొరేటర్లు మహ్మద్ ఇమ్రాన్, కేబుల్ మూర్తి, రాజాన రామారావు, వార్డు ఇన్‌చార్జిలు ఇల్లపు ప్రసాద్, గుడివాడ లతీష్, కోమటి శ్రీనివాసరావు, నాయకులు మొల్లి చిన్న, పూర్ణానంద శర్మ, షౌకత్ అలీ, మంత్రి శంకరనారాయణ, ప్రసాద్, సత్యనారాయణ, చట్టి మురళి, అచ్చిబాబు, బాబులునాయుడు తదితరులు పాల్గొన్నారు.
- 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు ఆధ్వర్యంలో వికాస్‌నగర్ కూడలి నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు బస్సుల్లో తరలివెళ్లారు. ఆయన జెండా ఊపి బస్సును ప్రారంభించారు.
- 75వ వార్డు నాయకుడు గొందేశి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పది కార్లు, ఐదు బస్సుల్లో పెదగంట్యాడ జంక్షన్ నుంచి వెళ్లారు.
- 76వ వార్డు నాయకుడు దొడ్డి రమణ ఆధ్వర్యంలో నడుపూరు గాంధీ పార్కు నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు.
- 67వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకురాలు పల్లా చినతల్లి ఆధ్వర్యంలో సంగివలస సభకు కార్యకర్తలు తరలి వెళ్లారు. యుద్ధానికి సిద్ధం అంటూ కార్యకర్తలు మూడు బస్సుల్లో బయల్దేరారు. కార్యక్రమంలో నాయకులు కామునాయుడు, జోసెఫ్, ప్రభాకర్, కనక, అన్నపూర్ణ, లక్ష్మి, సూర్య, దాలిరాజు తదితరులు పాల్గొన్నారు.
- 71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు భీమిలి సభకు తరలి వెళ్లారు. వార్డునుంచి ఏర్పాటు చేసిన మూడు బస్సుల్లో కార్యకర్తలు సభకు హాజరయ్యారు. నాయకులు మురళి, రమేష్, అప్పారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.
- 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత సారథ్యంలో నాయకులు, కార్యకర్తలు సంగివలస సభకు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వార్డు నుంచి ఏర్పాటు చేసిన బస్సుల్లో వారు తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: 87వ వార్డు నుంచి ఎన్నికల శంఖారావం సభకు మేము సైతం అంటూ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు అధ్వర్యంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లారు. సభకు తరలివెళ్తున్న బస్సులను కోమటి శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు.

- 87వ వార్డు నుంచి సీఎం సభకు పలువురు నాయకులు బయల్దేరి వెళ్లారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు వేణుబాబు, చిత్రాడ వెంకటరమణ, ఎన్నేటి రమణ, శ్రీను, దామోదర్, ఆడారి శ్రీను, దుగ్గపు దానప్పలు,, ప్రగడ రాము, తాతారావు తదితరులు పాల్గొన్నారు.
- 88వ వార్డు కాపుజగ్గరాజుపేట సచివాలయ పరిధిలోని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సభకు తరలి వెళ్లారు.

తరలివెళ్లిన అభిమానులు

అగనంపూడి: 85వ వార్డు అగనంపూడి కొండయ్యవలస వార్డు సచివాలయం నుంచి కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు బయల్దేరి వెళ్లారు. ప్రసాద్ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. కార్యక్రమంలో గెద్దాడ సత్యవతి, పెదిరెడ్ల హరీష్, దానబాల అప్పలనాయుడు పాల్గొన్నారు. సెక్టార్-2 కాలనీల నుంచి బస్సుల్లో, కారుల్లో పెద్ద ఎత్తున క్యాడర్ సమర శంఖారావానికి తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఇల్లపు ప్రసాద్, నక్కా రమణబాబు, బోర సోమునాయుడు పాల్గొన్నారు.

- 88వ వార్డు మంగళపాలెం నుంచి వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి గండ్రెడ్డి కనక మహాలక్ష్మినాయుడు, జేసీఎస్ మండల కో–ఆర్డినేటర్ వాడపల్లి రామచంద్రరాజు ఆధ్వర్యంలో బస్సులో కార్యకర్తలు, అభిమానులు బయల్దేరారు.
- కాపు జగ్గరాజుపేట నుంచి నమ్మి ప్రసాద్, మాడిశ అప్పరాజు ఆధ్వర్యంలో మహిళలు, కార్యకర్తలు తరలివెళ్లారు.
- 79వ వార్డు ప్రశాంతినగర్ వార్డు సచివాలయం శనివాడ, గల్లవానిపాలెం ప్రాంతాల నుంచి వైఎస్సార్‌సీపీ క్యాడర్ తరలి వెళ్లింది.

స్టీల్‌ప్లాంట్ నుంచి..

ఉక్కునగరం: సభకు సెక్టార్-1 పార్టీ కార్యాలయం నుంచి స్టీల్ వైఎస్సార్‌టీయూసీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. నాయకులు సాపే బ్రహ్మయ్య, వై.మస్తానప్ప, పుల్లారావు, వై.ఈశ్వరరావు, ఎస్.రమేష్‌కుమార్, ఆర్.జగదీష్ కుమార్, రాజు, ఆర్.అప్పారావు, జె.మోహన్, వి.ఉమాశంకర్, వై.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: 68వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో నాలుగు బస్సుల్లో పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు వరదాడ వెంకటరమణ, నంబారు రాజు, శశిభూషణరావు, సయ్యద్ హుస్సేన్ బ్రదర్స్, తెంటు గోపాలరావు, శ్రీనివాసరావు, శ్రీనివాస రెడ్డి, అప్పారావు, దొర, గుప్తా, మహ్మద్ రహీమ్, రొక్కం వెంకట్రావు,, ఈటి సురేష్, గుడివాడ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

- 69వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు. నాతయ్యపాలెంలో బస్సును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు మహిళా అధ్యక్షురాలు కమరున్నీసా బేగం, నాయకులు గండ్రెడ్డి రామునాయుడు, బోగాది అప్పారావు, సాలాపు వెంకటరావు, కాకి అప్పలరెడ్డి, విరోతి రాము, అంగ బాబూరావు, ఆకుల ఉపమాక, కనిమిరెడ్డి శ్రీను, కృష్ణంరాజు, పెట్ల అప్పారావు, కొత్తలంక సన్యాసిరావు, సంద్రాన వెంకటరమణ, మద్ది శంకర రెడ్డి, నారిపల్లి బంగారయ్య, జీరు క్రాంతి కుమార్, సంద్రాన భరత్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీగా బయల్దేరిన 75వ వార్డు శ్రేణులు



ర్యాలీ నిర్వహిస్తున్న 76వ వార్డు వైఎస్సార్ సీపీ శ్రేణులు



71వ వార్డు నుంచి బయల్దేరిన కార్యకర్తలు



ర్యాలీ నిర్వహిస్తున్న 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు



87వ వార్డులో జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న కోమటి శ్రీనివాసరావు



88వ వార్డు నుంచి సీఎం సభకు తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



68వ వార్డు అక్కిరెడ్డిపాలెం నుంచి బస్సులో బయల్దేరుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



69వ వార్డు నాతయ్యపాలెం వద్ద జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న బోగాది



73వ వార్డు నుంచి మహిళలు, కార్యకర్తల ర్యాలీ



88వ వార్డు కాపు జగ్గరాజుపేట నుంచి..



సెక్టార్-2 కాలనీల నుంచి కార్లలో బయల్దేరిన క్యాడర్



85వ వార్డు నుంచి కార్పొరేటర్ ఆధ్వర్యంలో..



ఉక్కునగరం నుంచి ..

ఘనంగా ‘పరిచయ్’



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కిమ్స్ ఐకాన్ సీవోవో సుఖేష్ రెడ్డి

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్ కిమ్స్ ఐకాన్‌లో బొల్లినేని మెడ్ స్కిల్స్ పీజీ విద్యార్థుల పరిచయ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కల్చరల్ ఫెస్ట్‌ను కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి ఆర్‌సీవోవో డాక్టర్ జి.బాలాజీ, సీవోవో జి.సుఖేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీవోవో మాట్లాడుతూ టైమ్ మేనేజ్‌మెంట్, ఆస్పత్రి రంగంలోని ఉపాధి అవకాశాలను విద్యార్థులకు వివరించారు. బొల్లినేని మెడ్ స్కిల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్.నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ కళాశాలలో నిర్వహిస్తున్న హెల్త్ కేర్, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమంలో ఎంహెచ్‌ఏ, పీజీ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. కిమ్స్ ఐకాన్ క్రిటికల్ కేర్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ డాక్టర్ హరి ప్రసాద్, డాక్టర్ రవి కృష్ణ, ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ డాక్టర్ చాణక్య, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

‘పారిశుధ్య నిర్వహణలో అలక్ష్యం వద్దు’



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్సీ సింహాచలం

గాజువాక: రోడ్లపై ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా పారిశుధ్య నిర్వహణను కొనసాగించాలని జీవీఎంసీ గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు సూచించారు. వారితో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. చెత్త తొలగింపు సరిగా లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిపై అలక్ష్యం ప్రదర్శించవద్దని పేర్కొన్నారు. యూజర్ చార్జీల వసూలు వేగవంతం చేయాలన్నారు. దీనిపై ప్రతిరోజు నివేదిక ఇవ్వాలని కోరారు. సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

రూ.1.05 కోట్లకు రోడ్ మార్జిన్ ఆశీలు వేలం



వేలం నిర్వహిస్తున్న జోనల్ కమిషనర్ సింహాచలం

గాజువాక: గాజువాకలో రోడ్ మార్జిన్ దుకాణాల ఆశీలు వసూలు, నెల్లిముక్కు కల్యాణ మండపం, గోపాలరెడ్డి నగర్ కొబ్బరితోట ఫలసాయానికి జీవీఎంసీ అధికారులు శనివారం వేలంపాట నిర్వహించారు. రోడ్ మార్జిన్ దుకాణాల నుంచి ఆశీలు వసూలుకు సంబంధించిన టెండర్‌ను జి.గోవింద్ అనే వ్యక్తి రూ.1,05,60,000కు పాడుకున్నారు. గతేడాది కంటే ఇది రూ.55వేలు అదనమని జోనల్ కమిషనర్ పి.సింహాచలం తెలిపారు. నెల్లిముక్కు కల్యాణ మండపం నిర్వహణ టెండర్‌ను రూ.4.50లక్షలకు ఖరారు చేశారు. గతేడాది ఈ టెండర్‌ను రూ.4,39,300 కు ఖరారు చేయగా, ఈ ఏడాది రూ.10,700 పెరిగినట్టు జెడ్సీ తెలిపారు. గోపాలరెడ్డి నగర్ కొబ్బరితోటను రూ.15,000కు ఖరారు చేశారు. వేలం పాటలో సూపరింటెండెంట్ కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు సత్కారం



డాక్టర్ భారతిని సత్కరిస్తున్న ఆస్పత్రి కమిటీ ప్రతినిధి రమణబాబు

అగనంపూడి: ఉత్తమ సేవలు అందిస్తున్న అగనంపూడి ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భారతిని గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ప్రశంసాపత్రాన్ని అందించి గౌరవించడం సంతోషంగా ఉందని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి నక్కా రమణబాబు అన్నారు. డాక్టర్ భారతిని కమిటీ ప్రతినిధులు శనివారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

1080వ రోజుకు ఉక్కు రిలే దీక్షలు



దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న పోరాట కమిటీ నాయకుడు, పాల్గొన్న కార్మికులు


కూర్మన్నపాలెం: మహోన్నతమైన భారత రాజ్యాంగానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని విశాఖ ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు విమర్శించారు. స్వాతంత్ర్యానంతరం ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధి చేసుకున్న ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తోందని ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న దీక్షలు శనివారానికి 1080వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు పాల్గొని, విశాఖ ఉక్కు–ఆంధ్రుల హక్కు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగించే వరకు కార్మికుల ఉద్యమం ఆగదన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా పార్లమెంట్‌లో అడ్డుకుని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని కోరారు. ఉద్యమంలో ప్రజలను కూడా భాగస్వాములను చేయాలన్నారు. కేంద్రప్రభుత్వం స్పందించి విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వరంగంలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉక్కు పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయానికి కార్పొరేట్ లుక్

- రూ.5 లక్షలతో సదుపాయాలు
- నేడు ప్రారంభోత్సవం



సిబ్బంది కోసం సమకూర్చిన ఫర్నిచర్



కార్యాలయంలో మీటింగ్ హాల్



కార్యాలయం లోపల ఏర్పాటు చేసిన కుర్చీలు

పెదగంట్యాడ: మండల తహసీల్దార్ కార్యాలయం కొత్తగా సొబగులు అద్దుకుంది. కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బందితో పాటు వివిధ సేవల కోసం వచ్చే వారికి సౌకర్యంగా ఉండేలా సదుపాయాలు ఏర్పాటు చేశారు. దీని కోసం ప్రభుత్వం రూ.5 లక్షలు నిధులు మంజూరు చేయగా, దాతల సహకారంతో చూడచక్కగా తీర్చిదిద్దారు.

నేడు ప్రారంభం

అధునాతన సదుపాయాలతో తీర్చిదిద్దిన కార్యాలయాన్ని కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆదివారం ప్రారంభించనున్నారు.

సదుపాయాలు ఇలా..

- కార్యాలయంలోని అన్ని గదుల్లో టైల్స్ ఏర్పాటు చేశారు. తహసీల్దార్ గదిలో కొత్తగా కుర్చీలు, బెంచీలు అమర్చారు.
- పాత కిటికీలను తొలగించి కొత్తగా అల్యూమినియం కిటికీలను అమర్చారు.
- మీటింగ్ హాల్‌ను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు.
- కార్యాలయానికి వివిధ సేవల కోసం వచ్చే ప్రజలు కూర్చునేందుకు కుర్చీలు ఏర్పాటు చేశారు.
- మొక్కలు వేసి, రక్షణగా కంచె నిర్మించారు.
- ఆవరణను పార్కింగ్ టైల్స్‌తో రూపుదిద్దారు.
- టెన్నిస్ కోర్టును నిర్మించారు.

ఆహ్లాదకర వాతావరణంలో సేవలు అందించేలా..



కార్యాలయంలో పని చేసే సిబ్బందికి మంచి వాతావరణాన్ని అందించేలా ఆధునికంగా గదులను తయారు చేయించాం. సేవల కోసం వచ్చే వారికి అనువుగా ఉండేలా సదుపాయాలు సమకూర్చాం. ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించుకునేందుకు మీటింగ్ హాల్‌ను రూపొందించాం. ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తాం.

–రమాదేవి, తహసీల్దార్, పెదగంట్యాడ మండలం